# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027. సెల్. 9440064440


తేది.02-08-2023

## విజ్ఞప్తి

కామ్రేడ్స్, ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి.

**డియర్ కామ్రేడ్స్,**

2018లో సర్కిల్ మేనేజ్‌మెంట్ రెండు గుర్తింపు యూనియన్‌లతో ట్రాన్స్‌ఫర్‌లపై గైడ్ లైన్స్ ఇచ్చింది. ఇప్పటి వరకు అవి అమలులో యుంటున్నవి అవి మార్పుచేయబడలేదు అందరికి తెలుసు.

ఈ మధ్యలో సర్కిల్ లో పై అధికారులు అందరు క్రొత్తవారే, కానీ క్రింది అధికారులు అందరు పాత వారే గ్రహించాలి.

ఏప్రిల్ / మే - 2023 నెలలో వరంగల్, సంగారెడ్డి అధికారులు సర్కిల్ ఆఫీసు గైడ్ లైన్స్‌ను చూడకుండా తమ ఇష్టము వచ్చినట్టుగా ఆర్డర్లు ఇచ్చారు. ఇందులో మహబూబ్‌నగర్ ఒ.ఎ.లో ఒక ఉద్యోగి 2271 రోజులు డ్యూటీ చేయలేదు. అయినా అచ్చటి అధికారులు వారికి అన్ని సదుపాయములు కల్పించారు. వీటిపై సర్కిల్ యూనియన్ 12-06-2023 న ఉత్తరాలు వ్రాసింది. అవి పరిష్కరించబడలేదు. (ఒకటి రెండు మినహా). సంబంధిత అధికారులతో చాలా మార్లు చర్చించాము. వారిలో చలనము లేదు. అందుకే తేది. 01-07-2023 న నోటీస్ ఇచ్చాము. కానీ అధికారులు కల్పించుకొని పరిష్కరిస్తామని చెప్పారు. అప్పుడు ఆందోళన కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసాము. ఈ మధ్యలో సర్కిల్ అధికారులు చొరవ తీసుకొని సంబంధిత అధికారులతోమాట్లాడినారు. దాని ఫలితంగా మనకు సమ్మతం లేకున్న సంగారెడ్డిలోని సమస్య కొలిక్కి వచ్చింది.

వరంగల్‌లో కూడా జి.ఎం. గారు కల్పించుకొని అన్యాయము జరిగిన ఆఫీషియల్‌ను పిలిచి క్రొత్తగా ఆప్షన్లు ఇమ్మన్నారు. వారు తేది. 18-07-2023 న ఆప్షన్ ఇచ్చారు. జి.ఎం. గారు తేది. 20-07-2023 న ఆర్డర్ ఇచ్చారు. దాని ప్రకారము అన్యాయము జరిగిన అభ్యర్థి తేది. 20-07-2023న తొర్రూరులో జాయిన్ అయ్యి రెండు రోజులు డ్యూటీ చేసారు. కానీ జి.ఎం. గారు తేది. 24-07-2023 నాడు ఏకపక్షంగా తేది. 20-07-2023 న ఇచ్చిన ఆర్డర్‌ను క్యాన్సల్ చేసారు.

తిరిగి అందరు అధికారులతో చర్చించాము. జి.ఎం. ~~[illegible]~~ (వరంగల్ గారు) చేసింది సరికాదని అందరికి తెలుసు. కానీ ఫలితము లేదు. కావున ఆందోళన కార్యక్రమానికి పిలుపునిచ్చాము. దీనిని జయప్రదం చేయాలని విజ్ఞప్తి.

కామ్రేడ్, రెండు నెలలు ఓపికతో యున్నాము. కారణాలు అర్థం చేసుకోవాలి.

**<u>ఆందోళన కార్యక్రమాలు</u>**

1) **తేది. 10-08-2023న నల్ల బ్యాడ్జీలు ధరించి డ్యూటీలు చేయాలి.**
2) **తేది. 11-08-2023న ఒ.ఎ/బి.ఎ. హెడ్ క్వార్టర్స్‌లలో లంచ్ అవర్ డెమాన్‌స్ట్రేషన్ చేయాలి.**
3) **తేది. 14-08-2023 న సర్కిల్ ఆఫీసు వద్ద మధ్యాహ్నము నిరసన ప్రదర్శన.**
4) **తేది. 17-08-2023 నుండి సర్కిల్ ఆఫీసు వద్ద ధర్నా కార్యక్రమము(ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు)**

ఇట్లు

(ఎ. రాజమౌళి)

స॥కా॥ ఎన్.ఎఫ్.టి.ఇ.టి.ఎస్.